నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశం
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజధాని పరిధిలో భారీగా నిర్మాణాలు , అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ప్రత్యేక అధికారి మరియు సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు ఆదేశించారు. గురువారం కలక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జిల్లా ప్రత్యేక అధికారి సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి సీఆర్డీఏ పరిధిలో నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మరియు సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన కొలువుదీరే సచివాలయం , విభాగాధిపతుల కార్యాలయాలు , ఇతర విభాగాలు పనుల పున:ప్రారంభం కానున్న దృష్ట్యా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సీఆర్డీఏ పరిధిలో చేపట్టనున్న నిర్మాణాలకు వచ్చే కార్మికులకు భద్రత ఏర్పాట్లు చేపట్టాలని , ఆసాంఘీక శక్తుల నుండి కార్మికులకు రక్షణ కల్పించే విధంగా పోలీసు శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణ రంగంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అనుకోని సంఘటనలు జరిగినపుడు వైద్యులను , అంబులెన్స్ , మందులు అందుబాటులో వుంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. రాజధాని పరిధిలో వున్న పీహెచ్సీ ని 30 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేయడం జరిగిందని , కార్మికులకు అవసరమైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి కమిషనర్ కు తెలిపారు. నిర్మాణ పనులకు కార్మికులు కుటుంబాలతో పనులకు వస్తారు కాబట్టి వారి కుటుంబాలలోని చదువుకునే పిల్లలను దగ్గరి లోని మిగతా 3వ పేజీలో

## గోశాల సందర్శనపై
# భూమన రివర్స్ డ్రామా

**మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



నిరాధార ఆరోపణలు చేయడం ఆధారాలు చూపించమని అడిగితే పలాయనం చిత్తగించడం వైసీపీ నాయకులకు మొదటి నుంచి అలవాటుగా మారిందని, టీటీడీ ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోపణలు చేయడం కాదు వాస్తవాలు నిరూపించాలని కూటమి నాయకులు చేసిన సవాల్‌పై భూమన కరుణాకర్‌రెడ్డి తోకముడిచారని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి కుట్రలకు పాల్పడుతున్నారని, వ్యక్తిగత సిబ్బందితో గోశాల సందర్శనకు అనుమతిచ్చినా... రోడ్డుపై పడుకుని డ్రామాలు ఆడటం వింతగా ఉందన్నారు. ఆరోపణలు నిరూపించేందుకు కార్యకర్తలతో రావాల్సిన పనేముంది? ఒంటరిగా వస్తే ఎవరు అడ్డుకుంటారు? అని మోహనకృష్ణ మిగతా 3వ పేజీలో



## ఎక్కడా చెత్త కనిపించకూడదు

- అవసరమైన పరికరాలు అందిస్తాం
- షెడ్యూల్ ప్రకారం సిబ్బందితో పని చేయించండి
- శానిటరీ ఆఫీసర్లకు 24/7 అందుబాటులో ఉంటా
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, పరిసరాలు అద్దంలా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. బుధవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శానిటరీ ఇన్ స్పెక్టర్లు, శానిటరీ సూపర్ వైజర్లతో ఎమ్మెల్యే నసీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సిల్టు కుప్పలుగానీ, చెత్త సమస్యలుగానీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఇంకా రెండు జేసీబీలు అవసరమని శానిటరీ ఆఫీసర్లు కోరగా, వీటిపై కమిషనర్‌తో మాట్లాడతానని తెలిపారు. గ్రాస్ కటింగ్ మిషన్లు, సిల్ట్ వర్కర్స్ పనితీరు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. షెడ్యూల్ ప్రకారం సిల్టు వర్కర్లతో పని చేయించాలని సూచించారు. 24/7 శానిటరీ ఆఫీసర్లతోతో అందుబాటులో ఉంటానని, ఏ సజిమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

## ప్రజా నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు - లింగా వెంకటేశ్వర్లు



**దుర్గి, మేజర్ న్యూస్ :** నేడు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దుర్గి మండలం, ముటుకూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు లింగా వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాచర్ల నియోజకవర్గం లో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీతో గెలిచి పల్నాడు పులిగా పేరుగాంచిన మాచర్ల శాసనసభ్యులు నియోజకవర్గాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిదని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే జూలకంటి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్య భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మాచర్లలో నేడు జరగనున్న జూలకంటి జన్మదిన ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు.

## మాచర్ల అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు - పుట్టా భార్గవ్



**దుర్గి, మేజర్ న్యూస్ :** మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు పుట్టా భార్గవ్ (మాచర్ల నియోజకవర్గం తెలుగు యువత) నేడు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుట్టా భార్గవ్ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ., భవిష్యత్తులో మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా పల్నాడు జిల్లాలో మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీచర్ల ప్రమోషన్ల జాబితా ఆన్ లైన్‌లో ఉంచాం

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్ యాజమాన్యములోని పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులందరూ పాఠశాల విద్యా సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాల మేరకు అర్హత గల సెకండరీ గ్రేడ్ టీచర్లు తత్సమాన కేడర్లు నుండి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించుటకుగాను తాత్కాలిక సీనియారిటీ జాబితా (అప్పీల్స్ అనంతరము) జిల్లా విద్యాశాఖాధికారి వారి వెబ్ సైట్ నందు పొందుపరిచారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు, తత్సమాన కేడర్ల వెబ్సైట్ లింక్ deognt. blogspot. comలో ఉన్న సీనియారిటీ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే 19వ తేదీలోపు జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు వారి కార్యాలయమునకు తెలియజేయవలసినదిగా కోరారు.

# నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు

### అధికారులతో సమీక్షించిన కలెక్టర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉచిత ఇసుక విధానం, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు భూసేకరణ, త్రాగునీటికి సమ్మర్ యాక్షన్ ప్లాన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఎంఎస్ఎంఈ సర్వే, ఎంఎస్ఎంఈ పార్క్ లు, స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మినీ శంకరన్ కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లను ఏర్పాటుకు భూములు గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో నిర్దేశించిన విధంగా ఈ వేస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు , ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నగరపాలక సంస్థతో అనుసంధానమైన ఏజెన్సీకి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ కు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జ్యోతి బసు, డీపీఓ సాయికుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్ఈ డి.శ్రీనివాస్, పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక కార్యక్రమం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 19న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంద్రలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్ట నున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో నగరంలో జీఎంసి తీసుకుంటున్న చర్యలు, ప్రజలా సహకారం, భాగస్వామ్యంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ప్రత్యేక అంశాల ప్రాతిపదిన చేపట్టే స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంద్రలో భాగంగా ఈ శనివారం ఈ-వేస్ట్ నిర్వహణపై చేపట్టనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈ-వేస్ట్ అందించే ప్రజలు తప్పనిసరిగా రశీదు పొందాలని సూచించారు. సిఆర్డీఏ చేపట్టిన ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 విస్తరణ పనుల్లో భాగంగా స్వర్ణభారతి నగర్ లో ప్రభావితమయ్యే ఆక్రమణదారుల్లో అర్హులకు ప్రభుత్వం నుండి ఇప్పటికే ఇంటి పట్టాలు అందాయని, అనర్హులకు అందవని తెలిపారు. దీర్ఘకాలంగా పన్ను చెల్లించని వారిపై ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, అనధికార మీడియా డివైస్ డిస్ప్లే బోర్డ్ లను స్వచ్ఛందంగా తొలగించు కోకుంటే జీఎంసినే తొలగిస్తుందని స్పష్టం చేశారు. అనధికార లే అవుట్స్ ని ఉపేక్షించ బోమని, ఇప్పటికే కొన్ని తొలగించామని, తిరిగి కొందరు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జీఎంసి నుండి తీసుకున్న నిర్దేశిత ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేపట్టేవారి నిర్మాణాలు నిలిపి వేయడం, ప్లాన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధా నికి ప్రతి ఒక్కరూ సహకరించాలి, వచ్చే నెల నుండి పటిష్టంగా నిషేధం అమలు చేస్తామన్నారు. రోడ్ల పక్కన అనధికార వాహనాల పార్కింగ్ నిషేధమని, ఇక నుండి అటువంటి వాహనాలను జీఎంసి సిబ్బంది తొలగిస్తారన్నారు. ఖాళీ స్థల యజమా నులకు నోటీసులు ఇస్తున్నామని, స్పందించని వారి స్థలాలను జీఎంసి స్వాధీనం చేసుకుంటామన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను సోమవారం నుండి పునః ప్రారంభంకు చర్యలు తీసుకుంటామని, సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల మేరకు తగిన జాగ్రత్తలతో ఆపరేషన్లు జరిగేలా చూస్తామన్నారు. నగరపాలక సంస్థ ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి పథంలో క్లీన్, గ్రీన్ గుంటూరుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

## కొరటిపాటి ప్రేమ కుమార్‌కు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంది

### ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని సిద్ధార్థ నగర్‌లో ఉన్న ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నివాసం వద్ద గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా కొరటిపాటి ప్రేమ కుమార్ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు రాబోయే రోజుల్లో రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ఆశీర్వదించడం జరిగింది. కొరటిపాటి ప్రేమ కుమార్ కు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉందన్నారు. తన అంతకు నిత్యం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తోట చిన్న వెంకటేష్,ఎ ఎం సి మాజీ డైరెక్టర్ ప్రభు, జోషి,వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు లోని సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరచడం పట్ల పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గురువారం అభినందించారు. ఆయన కళాశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ పేద విద్యార్థులు మంచి ప్రతిభను కనబరచడం తనకు ఎంతో ఆనందకరంగా ఉందని చెప్పారు .పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చూపి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచారని చెప్పారు.ఈ సందర్భంగా ధూళిపాళ్ల మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఎంపీసీ 96%,బై పి సి 92%, సి ఈ సి 76% జూనియర్ ఇంటర్ ఎంపీసీ 94%, బై పి సి 95% , సి ఈ సి 79% మార్పులు సాధించి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభను చూపిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా వ్యవస్థల్లో అనేక సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ విద్యాలయాలను విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలుపుతున్న యువనేత విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కృషిని ఆయన అభినందించారు. మంచి ఫలితాలు సాధించడం కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

# హిమోఫిలియాకు జీజీహెచ్‌లో అధునాతన వైద్యం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




- రోగులు సద్వినియోగం చేసుకోవాలి
- హిమోఫిలియా బాధితులకు ప్రతి నెలా రూ.10 వేలు పింఛన్
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

హిమోఫిలియా బాధితులకు గుంటూరు ప్రభుత్వా స్పత్రిలో అధునాతన వైద్య సేవలు అందిస్తున్నామని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ సూచించారు. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా గురువారం గుంటూరులోని ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ యశస్వి రమణతో కలిసి అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లా డుతూ గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో పేద రోగుల కోసం కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రోగుల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హిమోఫిలియా రోగులకు ప్రతి నెలా రూ.10 వేలు పింఛన్ అందిస్తున్నామని వెల్లడించారు. తద్వారా రోగులకు చేయూతగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఏడాది కాలంగా జీజీహెచ్ లో హిమోఫిలియా రోగులకు సత్వర సేవలందిస్తోన్న సుధీర్ కు అభినందనలు తెలిపారు. జన్యుపరమైన వ్యాధులతో రక్తస్రావమయ్యే ఈ వ్యాధిపై అవగాహన కల్పించడం మంచి నిర్ణయ మన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో గతేడాది హిమోఫిలియాతో బాధపడు తున్న నాగ దుర్గ అనే మహిళకు రూ.1.30 కోట్లు వెచ్చించి వైద్యం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సమత, జీజీహెచ్ సూపర్నెంట్ ఎస్ ఎస్ వి రమణ, డాక్టర్ శైలజ, డాక్టర్ దేవకుమార్, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ వెంకారెడ్డి, డాక్టర్ మురళి, డాక్టర్ పోలయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మానుకొండ జాహ్నవి

**నిరుపేద టీడీపీ కార్యకర్త కుటుంబానికి నిత్యావసరాల అందజేత**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేసి మానవత్వం చాటుకున్నారు తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి. వివరాలలోకి వెళ్ళితే నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త లింగంగుంట్ల వెంకటేశ్వర్లు గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నిరు పేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వర్లు మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కుటుంబం గడువక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి చల్లించి పొయ్యారు. వెను వెంటనే అన్నిరకాల నిత్యావసర సరుకులను మానుకొండ జాహ్నవి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా గురువారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేతుల మీదుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్లు సతీమణి యేసుమ్మ, కుమారుడు రమేష్ లకు నిత్యావసర సరుకులను మానుకొండ జాహ్నవి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ మాట్లాడుతూ గత ఏడాది నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్లు మృతి చెందటం చాలా బాధాకరమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి ఆర్థిక సహాయంతో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులను అందజేయటం జరిగిందన్నారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు టీడీపీ పరంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ఆధ్వర్యంలో సహాయ సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మృతి చెందిన నిరు పేద తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులను అందజేసిన మానుకొండ జాహ్నవిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండ్రు శ్రీనివాసరావు, మల్లవరపు శ్యాం, కొండెపోగు సునీల్ రాజు, గర్నెపూడి నాయుడు, చింతిరాల బాబు, కుమార్, జయపాల్, కందుకూరి కోటేశ్వరరావు, ప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో దళితులకు కూటమి హయాంలోనే న్యాయం

**ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్**



దాచేపల్లి, మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గములోనీ పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చిలుమల దుర్గారావు ,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గనిపల్లి శ్యామ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఏసుపోగు రాంబాబు అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని మరోసారి చంద్రబాబు రుజువు చేశారని, ఎస్సీ ఉప వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం తో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దాని పై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదిక పై కేబినెట్ చర్చించి, వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలైందని, మాల, మాదిగ సహా 59 కులాలు, ఉపకులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించారని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078 మంది. వీరిలో మాదిగలు 67,02,609 కాగా, మాలలు 55,70,244. మాదిగల జనాభా మాలలకంటే 11,32,365 మంది ఎక్కువ అని అన్నారు. 1997 లో ఏ, బీ, సీ, డీ గా వర్గీకరణ చేయాలని ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ ఉద్యమం ఉప్పెనలా సాగడంతో షెడ్యూల్డ్ కులాల మధ్య నెలకొన్న సామాజిక అసమానతలు అధ్యయనం చేసేందుకు 1996 సెప్టెంబర్ 10న రామచంద్రరాజు కమిషన్ ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదంతో అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఏ గ్రూపులో రెల్లి సహ 12 కులాలు, బీ గ్రూపులో మాదిగ సంబంధిత 18 కులాలు, సీ గ్రూపులో మాల కులస్తులతో పాటు మరో 24 కులాలు, డీ గ్రూపులో ఆది ఆంధ్ర కులాలను చేర్చారని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని ధర్మాసనం తుది తీర్పు ఇచ్చిందన్నారు. కేబినెట్ ఆమోదంతో ఎస్సీ లందరు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్టీ ఎస్సీ సెల్ బండ్ల ప్రభుదాసు, వేల్పుల ముత్తయ్య, కొత్తపల్లి గోపాల్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి దైద చిన్నబాబు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి కరుణాకర్ , కత్తి ప్రసంగి జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మరియు నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజేపల్లి కొండలు, పిడుగురాళ్ల పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జార్జి, పట్టణ అధికార ప్రతినిధి మందా డేవిడ్, మాచవరం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎందురి సాంబయ్య, మాచర్ల మండలం అధికార ప్రతినిధి పాలెపోగు శేఖర్, ఎమ్మార్పీఎస్ నేతలు మాతంగి సత్య ఆనందం, మీసాల బాబు, వర్ల అగస్టీన్, రామ ఇశ్రాయేలు, దేవరకొండ సుశీల, వడ్లమూడి కోటేశ్వరి , ఏసుపోగు ఏసు, పత్రా ప్రభుదాసు తదితరులు ఎస్సీ నాయకులందరూ పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

స్కూల్స్ లలో , పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ పీడీ , డిఇఓ కి సూచించారు. నిర్మాణ రంగానికి సంబంధించి కాంట్రాక్టర్ల నియామకం ప్రభుత్వ నిబంధనల మేరకు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల మేర భవన నిర్మాణాలు చేపట్టాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ భవన నిర్మాణం జరిగే ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రాజధాని నిర్మాణానికి బయటి ప్రాంతాల నుండి కార్మికులు అధిక సంఖ్యలో వస్తున్నందున లా అండ్ ఆర్డర్ చక్కగా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్మికులకు చట్టపరంగా అందించవలసిన సౌకర్యాలపై దృష్టి పెట్టాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. నిర్మాణ పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ చక్కగా చేపట్టలని డిపిఓ కు సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువకులకు కాంట్రాక్టర్లతో మాట్లాడి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నిర్మాణాలకు సంబంధించి అవసరమైన మెటీరియల్ అందేలా భూగర్భ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎన్. ఎస్. కె. ఖాజావలి , జెడ్ పీ సిఇఓ జ్యోతిబసు , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి , డిఇఓ రేణుక , జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి , డిపిఓ నాగసాయి కుమార్, ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మి , జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి , కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి దేవి, మైనింగ్ ఆర్ ఐ లావణ్య , ఎక్సైజ్ , పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గోశాల సందర్శనపై భూమన రివర్స్ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. గోవులు బెదిరిపోతాయి.. గుంపులుగా రావొద్దు.. భూమనతో పాటు, సెక్యూరిటీ సిబ్బంది లోపలకు వచ్చి, ప్రశాంతంగా గోవులకు ఇబ్బంది కలిగించకుండా వెళ్ళాలని పోలీసులు చెప్తుంటే... 500 మంది అల్లరి మూకలని వేసుకుని గోశాలకు వచ్చి, గోవులని బెదిరిస్తామని అంటే ఎవరు ఊరుకుంటారు? వైసీపీ నాయకుల్ని గృహనిర్బంధం చేయలేదని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చెబుతుంటే... భూమన మాత్రం తనను అడ్డుకుంటున్నారంటూ వైసీపీ నీలి మూకలను పోగేసి రివర్స్ డ్రామాలు ఆడటం విడ్డూరంగా ఉందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వైసీపీ మొదటి నుంచి ప్రయత్నం చేస్తుందని, బ్రహ్మోత్సవాల సమయంలో, ముక్కోటి ఏకదాశి సమయంలో, ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి కళ్యాణం సమయంలో ఏదోక అలజడి సృష్టించి కూటమి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నిందలు మోపడమే పనిగా పెట్టుకున్నారని, నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. భూమన టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయని, వైసీపీ ప్రభుత్వంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారని, గత ప్రభుత్వ అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా భూమన మాట్లాడుతున్నారని, భారతీయ న్యాయ సంహిత 356, ఐటీ యాక్ట్ 74 ప్రకారం ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దాణా పేరుతో కోట్ల రూపాయలు కుంభకోణానికి పాల్పడ్డారని, కాలం చెల్లిన మందులను వినియోగించి గోవుల మృతికి కరుణాకరరెడ్డి కారణమయ్యారని అన్నారు. గోవు, గోవిందుడితో ఆటలాడవద్దని భూమనకు మన్నవ మోహనకృష్ణ హితవు పలికారు.

# అనుచిత పోస్టులు పెట్టిన కృష్ణవేణి అరెస్ట్

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియాలో అనుచిత పోస్టులపై మంగళగిరికి చెందిన పాలేటి క్రిష్ణ వేణిని అరెస్టు దాచేపల్లి పోలీసులు. గురువారం అరెస్ట్ చేశారు వెంకయ్య నాయుడు ఇంటికి మందా క్రిష్ణ మాదిగ భోజనానికి వెళ్ళిన సమయంలో అనుచిత పోస్ట్ చేసిన కృష్ణవేణి పై తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల ప్రధాన కార్యదర్శి, ఎస్సీ సీనియర్ నాయకుడు చిలుముల దుర్గారావు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి క్రిష్ణవేణిని దాచేపల్లి సి ఐ భాస్కరరావు, ఎస్ ఐ పాపారావు పోలీస్ సిబ్బంది కలిసి వెళ్లి హైదరాబాద్లో ఉన్న కృష్ణవేణిని అరెస్ట్ చేసి దాచేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు తెలిపారు. ప్రస్తుతం దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఉన్న కృష్ణ వేణి సాయంత్రం నాలుగు గంటలకు రిమాండ్ కు తరలించారు.

# ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్నా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు కార్యదర్శి ప్రద్యుమాని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరినట్లు వెల్లడించారు. రహదారులను విస్తరణ చేసేందుకు తగిన సహాయ,సహకారాలు అందించాలని కోరారు. జేఎన్టీయూ కాలేజీని యూనివర్సిటీగా మార్చాలని, కాకాని గ్రామం ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని కోరారు.

## డా.సుధీర్ భార్గవ్ రెడ్డికి అండగా ఉండండి



సత్తెనపల్లి మేజర్ న్యూస్: వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉండాలని వైసీపీ నాయకులు గజ్జల నాగభూషణ్ రెడ్డి అన్నారు. మండలం లోనిలక్క రాజు గార్లపాడు గ్రామంలో నాగమయ్య స్వామి తిరుణాలలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవరెడ్డి, గజ్జల నాగభూషన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని అనంతరం గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ముందుగా గజ్జల నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి జగనన్న 2.0 చూస్తామని తప్పకుండా మన సత్తెనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ తిరుణాలకు నన్ను ఆహ్వానించిన గ్రామ ప్రజలకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నని వచ్చే ఎన్నికల్లో నాకు మీ అందరూ అండదండగా ఉండి మన సత్తెనపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని అలాగే జగనన్నను సీఎం చేసుకోవాలని తెలియజేస్తూ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు చిలక జైపాల్, గ్రామ మాజీ సర్పంచ్ శివయ్య, అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో ప్రారంభమైన శ్రీ జీవన్ సాగర్ ఎగ్జిబిషన్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

కాశ్మీర్ అందాలు,జలకన్యల విన్యాసాలతో శ్రీ జీవన్ సాగర్ ఎగ్జిబిషన్ గుంటూరు గుంట గ్రౌండ్ నందు బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ నందు మొట్ట మొదటిసారి అతిపెద్ద కాశ్మీర్ సెట్టింగులతో మన గుంటూరు ప్రజలను ఆనందపు జల్లులతో ముంచడానికి విదేశీ యువతులతో జలనకన్య విన్యాసాలు,అన్ని రకాల ఎమ్యూజ్మెంట్ రైట్స్తో మీ పిల్లలను ఆనందింపచేయుటకు ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు మోహన్ రావు,జుబేర్,అచ్చయ్యలు తెలిపారు.ఈ ఎగ్జిబిషన్ ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10:00 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన వేమూరు శాసన సభ్యులు నక్క ఆనందబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ వేసవి తాపంలో నగర ప్రజలు స్వేద తీరుటకు ఇలాంటి ఎగ్జిబిషన్స్ దోహదపడతాయన్నారు. చిన్నారులు మహిళలకు వినోదాలకు, షాపింగ్ చేసుకునేందుకు వీలుగా నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గుంటూరు 6వ డివిజన్ కార్పోరేటర్ పోతురాజు సమత,శ్రీ జీవన్ సాగర్ ఎగ్జిబిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే మంచి ఫలితాలు

### డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయి అనడానికి యశస్విని ఆదర్శంగా చెప్పవచ్చని ,కె ఎస్ కె విద్యాసంస్థల సీఈవో హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, డాక్టర్ డేవిడ్ యశ్వంత్ లు పేర్కొన్నారు. గురువారం చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామ పరిధిలోని క్వారీ వద్ద ఉన్న హార్వెస్ట్ ఇండియా జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులు గాను 463 మార్కులు సాధించిన జి. యశస్విని అభినందించి మాట్లాడారు .అనంతరం స్పార్క్ ఇంగ్లీష్ మీడియం లో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, జర్మియా, మనోజ్ గారు పాల్గొన్నారు.

## "సామాజిక న్యాయాన్ని సాధిద్దాం" అంటూ ఐద్వా ఆధ్వర్యంలో యాత్ర

**గుంటూరు మేజర్ న్యూస్:**




"సామాజిక న్యాయాన్ని సాధిద్దాం" అని ప్రజా చైతన్య యాత్ర అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో పాత గుంటూరు సుందరయ్య నగర్ ,ప్రగతి నగర్, గుజ్జనగుండ్ల, కొబాలపేట, ప్రాంతాలలో యాత్ర జరిగింది. ఈ యాత్రలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్. అరుణ మాట్లాడుతూ మహనీయులు, సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కందుకూరి వీరేశలింగంలను స్మరించుకుంటూ వారి జయంతులు సందర్భంగా యాత్రలు జరిగాయి. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ దళితులు అట్టడుగు వర్గాలు రిజర్వేషన్లు కోల్పోయే విధంగా చేస్తున్నాయ న్నారు. ఇప్పటికీ అంటరాని తనం, కుల వివక్ష, రెండు గ్లాసులు పద్ధతి ఇప్పటికీ కొనసాగుతున్నాయని కులాంతర వివాహాలు చేసుకున్న వారిని చంపుతున్నారని అన్నారు బాల్యవివాహాలు సతీసహగమనం లాంటి రుగ్మతల మీద పోరాడారని వితంతు పునర్వి వాహాలు కందుకూరి జరిపించారని అలాంటి సాంప్రదాయాలను కొనసాగించకుండా మూఢ నమ్మకాలకు ఆజ్యం పోస్తూ కుల మతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారు అన్నారు. మద్యం, మత్తు పదార్థాలు సేవించి చిన్న పెద్ద తేడా లేకుండా పసిబిడ్డలపై ముసలి వాళ్ళ పై అత్యాచారాలు జరుగు తున్నాయని ప్రభుత్వం వీటిని అరికట్టడంలో విఫలమైందని అన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పని ప్రదేశాల్లో అంతర్గత లైంగిక వేధింపుల కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అధిక ధరలు విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధర పెరగడం వల్ల ఆ భారం మహిళలపై పడుతుందని వీటిని అదుపు చేయాల్సింది పోయి సాధ్యం చూస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేకుంటే మహిళలంతా ఐక్యమై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు జి .రమణ ఏ. కళ్యాణి, ఫాతిమా నాగలక్ష్మి, సుకన్య సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## రూ.5కే ఆహారం అందడంతో ప్రజలు హర్షం

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



అన్నక్యాంటీన్లలో రూ.5కే ఆహారం అందడంపట్ల పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం అమరావతి రోడ్ ఐడి హాస్పిటల్ వద్ద గల అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో కలిసి టిఫిన్ చేస్తూ వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం టిఫిన్ చేసినా రూ.30కి పైగా ఖర్చు అవుతుందని, కాని అన్న క్యాంటీన్లలో పూటకు రూ.5కే ఆహారం అందుతుండం పట్ల ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. క్యాంటీన్ ల్లో అందే ఆహారంపై ప్రజలు క్యూఆర్ కోడ్ ద్వారా అందిస్తున్నఅభిప్రాయాల మేరకు పలు మార్పులు చేస్తున్నారన్నారు. క్యాంటీన్ కి వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకుండా చర్యలు తీసుకోవాలని అక్షయ పాత్ర సిబ్బందిని, నోడల్ అధికారులను ఆదేశించారు.

## లౌకిక వాదాన్ని రక్షించిన సుప్రీంకోర్టు

### - జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు మేజర్ న్యూస్ :**



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వక్ఫ్ సవరణ బిల్లుపై వచ్చిన 75 పిటిషన్లు పరిశీలించి మే 5వ తేదీ వరకు వక్ఫ్ సవరణ బిల్లును అమలు చేయవద్దని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్ లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి స్వాగతించారు. రాజ్యాంగం పేర్కొన్న లౌకికవాదాన్ని ఈ తీర్పు రక్షిస్తుందన్నారు. అధికార పార్టీలకు కీలుబొమ్మలుగా మారిన అధికార యంత్రాంగం చేతులో వక్ఫ్ ఆస్తులు పెట్టడం దారుణం అన్నారు. వక్ఫ్ బోర్డులో కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని నూతన నియామకాలను చేపట్టరాదని సుప్రీంకోర్టు పేర్కొనడం అభినందనీయమన్నారు. తదుపరి విచారణ చేపట్టే వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయరాదని తెలపటం సముచిత నిర్ణయం అన్నారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులను నియమించాలనే భావన లౌకికవాదానికి పెను ప్రమాదం అన్నారు. ఆఘ మేఘాల మీద లోక్ సభలో 56 ఓట్ల మెజారిటీతో, రాజ్యసభలో 33 ఓట్ల మెజారిటీతో వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింప చేసుకొని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 5న రాష్ట్రపతి ఆమోద ముద్ర పొంది త్వరలో వెంటనే అమల్లోకి తీసుకు రావాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలకు సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీలో యూకే ఎడ్యుకేషన్ ఫెయిర్

### - బ్రిటన్ వర్సిటీల ప్రతినిధులు హాజరు



**మంగళగిరి మేజర్ న్యూస్:**

అమరావతిలోని ఏపీ ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీలో బుధవారం యూకే ఎడ్యుకేషన్ ఫియిరు నిర్వహించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరియు అచీవర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ విద్యా ప్రదర్శనను వర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. బ్రిటన్ కు చెందిన వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు, విద్యావంతులు ఫెయిర్ కు హాజరై విద్యార్థులకు పలు వివరాలను వెల్లడించారు. ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్, బర్మింగ్ హామ్ సిటీ యూనివర్సిటీ, మాంచెస్టర్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీల ప్రతినిధులు హాజరై విద్యార్థులకు విద్యా పరమైన అంశాలలో పలు సూచనలు చేశారు. ఆయా యూనివర్సిటీలలో అందుబాటులో ఉన్న కోర్సులు, ఫీజల వివరాలు, అక్కడ లభించే మసతులు, ప్రయాణ సదుపాయాలు, దనతి వివరాలను తెలియజేసి ఉన్నత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలూమ్ని యూనియన్ వ్యవస్థాపకులు డాక్టర్ పనమ్ ఆరోబా, యూకే పార్లమెంట్ మాజీ సభ్యులు వీరేంద్ర శర్మ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ నిటేషన్స్ డైరెక్టర్ లక్ష్మీనరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి గుంటూరు రాక

### జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు



**గుంటూరు మేజర్ న్యూస్:**
సమసమాజ స్థాపనకు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. జాతీయ స్తాయిలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొందనిబీజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండు రంగ విఠల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగ నిర్మాతను ఎన్నో ఇబ్బందులకు గురి చేసారు. అంబేద్కర్ 134 వ జయంతి పక్షోత్సవాలు బీజేపీ ఆధ్వర్యంలో గొట్టిపాటి కళ్యాణ మంట పంలో శుక్రవారం నాలుగు గంటలకు నిర్వహిస్తామని చంద్రమౌళి నగర్ లోని బిజెపి కార్యాలయం నందు గురువారం జరిగిన పత్రికా విలేఖరుల సమావే శంలో వెల్లడించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా వస్తున్నారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుట్రతో అంబేద్కర్ ను రెండుసార్లు ఎన్నికల్లో ఓడించిందని ఆరోపించారు. ఆయన కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన శక్తివంతమైన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నో అవమానాలకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్, ప్రధాని మోడీ గురించి మాట్లాడటం సరైన విధానం కాదన్నారు. ఆ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, ముఖ్య నేతలు రానున్నారు. మేధావులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారని వెల్లడించారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ధారా అంబేద్కర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ని అవమానిం చింది కాంగ్రెస్ పార్టీ మరియు ఆత్మ శోభకు గురిచేసింది కాంగ్రెస్ పార్టీ. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మరియు సొంత లాభం కోసం కాంగ్రెస్ పార్టీ ఎక్కువసార్లు రాజ్యాంగాన్ని సవరించింది. భారతీయ జనతాపార్టీ 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం దేశ హితం కోసం ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగాన్ని 26సార్లు మాత్రమే సవరించింది అని వివరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వైవి సుబ్బారావు, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శనివారం గుంటూరులో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**
క్రీస్తు పునరుద్ధానాన్ని పురస్కరించుకొని ప్రపంచ శాంతి కొరకు భారత దేశ సమైక్యత కొరకు ఈ నెల 19వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు గుంటూరు నగరంలోని వివిధ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ పాస్టర్ రెవరెండ్ గనుపల్లి.సతీష్ బాబు తెలియజేశారు. గురువారం స్థానిక సిఎస్ఐ చచ్చినందు రన్ ఫోర్ జిజెస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జి.సతీష్ బాబు మీడియాతో మాట్లాడుతూ క్రీస్తు పునరుద్ధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా శాంతి సమానత్వంతో ఎదుటివారిని ప్రేమించాలనే క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించే విధంగా క్రైస్తవులు శాంతి సమాధానానికి చిహ్నామని తెలియజేస్తూ ఈ యొక్క రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శనివారం ఉదయం 6 గంటలకు నగరంపాలెంలోని వెస్ట్ పారిస్ చర్చి హయ్యర్ హాల్ నుండి ప్రారంభమై కలెక్టరేట్, కంకరగుంట ఫ్లైఓవర్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం, లాడ్జి సెంటర్, శంకర్ విలాస్, ఏసీ కాలేజీ వద్ద ముగుస్తుందని నగరంలోని క్రైస్తవ విశ్వాసులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మనుషుల మధ్య మానవ సంబంధాలు సహోదర ప్రేమ పెంపొందించేందుకు ప్రజలందరూ శాంతి సంతోషాలతో మెలుగుట కొరకు ఈ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మల్లెల రాజు, పాస్టర్ పాల్ మనోహర్, బాబు ఆశీర్వాదం, రత్న ప్రసాద్, ఆనందపాల్, విల్సన్, పరిశుద్ధ రావు తదితరులు పాల్గొన్నారు.







# మాజీ ముఖ్యమంత్రి రైతుల వెన్ను విరిచాడు

## - ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..

**దుర్గి, మెజర్ న్యూస్ :**

ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి అన్నివిధాలుగా రైతుల వెన్ను విరిచిన దుర్మార్గ పాలకుడు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దుయ్యబట్టారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దుర్గి ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని, రైతులకు పరికరాలను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వ్యవసాయాన్ని కూల్చి.., రైతాంగాన్ని దగా చేసి హరితాంధ్రను ఎడారిగా మార్చారని జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్న వడ్డీతో రుణాలకు మంగళం పాడి.., ధరల స్థిరికరణ, ప్రకృతి విపత్తులకు నిధులు కేటాయించకుండా రైతులను దారుణంగా మోసగించారని ధ్వజమెత్తారు. 2014 %-% 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో హార్టికల్చర్, సెరి కల్చర్, ఆక్వా కల్చర్ వంటి వ్యవసాయ అనుబంధ రంగాలన్నీ ఘననీయంగా వృద్ధిని పుంజుకున్నాయని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి గద్దెనెక్కిన తరువాత వాటిని గాలికొదిలేసి.., రైతులను సర్వనాశనం చేశారని చెప్పారు. వెలిగొండ, పోలవరం వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టులన్నింటినీ అటకెక్కించి, చోద్యంచూశారని విమర్శించారు. తొడలు కొట్టి, మీసాలు దువ్విన మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి అని ఎద్దేవ చేశారు.




### పల్నాడు రైతుల దృక్పథం మారాలి..!

పల్నాడు రైతులు సాంప్రదాయ వ్యవసాయానికి స్వస్తి చెప్పి.., సెరీ కల్చర్, హార్టికల్చర్ రంగాల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీఠ వేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఒకదానిని ఫైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి.., నియోజకవర్గం రైతాంగానికి అవగాహన సదస్సులను నిర్వహించి, అవగాణ పరచే చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి, మిరప పంటలను తగ్గించి.., పట్టు ఉత్పత్తి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. అనంతరం సబ్సిడీ పై 35 మంది రైతులకు మంజూరైన 41 లక్షల విలువ చేసే వ్యవసాయ యంత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.

## ఏపీ హాజ్ కమిటీ లో కమిటీ సభ్యులుగా దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్ నియామకం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్. హాజ్ కమిటీ యాక్ట్ ప్రకారం 13 మంది హాజ్ కమిటీ సభ్యులు నునామినేట్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు చేసింది. దుగ్గిరాల మండల ఎంపీపీ షేక్ జబీన్ ను హాజ్ కమిటీలో ఎంపిక చేశారు. కమిటీ సభ్యులు మూడు సంవత్సరాలు ఈ పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వులలో పేర్కొన్నారు.ఏపీహాస్ కమిటీకి ఎంపికైన ఎంపీపీ షేక్ జబీన్ను. మండలంలోని పలువురు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయ కులు శాలువాలతో ఘనంగా సన్మానించి బొకేలను అందజేశారు. ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే.జవహర్లాల్ నెహ్రూ, పరిపాలనాధికారి చంద్రమోహన్, వాసిరెడ్డి శ్రీనివాసరావు,దుగ్గిరాల పంచా యతీ సెక్రటరీ కె. వివేకానంద. మండలంలోని పలువురు దేశం పార్టీ నాయకులు పంచాయతీ సెక్రెటరీ పాల్గొని అభినందనలు తెలిపారు.

## దుగ్గిరాల గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలం లోని లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిది చెక్కు లను తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం పంపిణీ చేశారు .చిలువూరు గ్రామంలో చిలువూరు మాణిక్యరావుకి 1, 06 వేలు, ఈమని గ్రామంలో నరిశెట్టి సాంబ శివరావుకు లక్ష ఇరవై ఐదు వేలు, పృద్వికి 45,518 రూపాయలు వక్కలగడ్డ సత్యనారాయణకు 40 వేల రూపాయలు, గొడవర్రు గ్రామంలో నడకుదుటి బసవపు న్నయ్యకు 35,000 వేలు, కంఠం రాజు కొండూరు గ్రామంలో షేక్ బర్క తునకు 23,920 రూపాయలు, పెదపాలెం గ్రామంలో జి. వేణు గోపాలకు 25 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.సం.నే ని శ్రీ అనిత ,ఎంపీపీ షేక్ జబీన్., ఎంపీటీసీలు గ్యార నిర్మల, మరియ రోజమ్మ ,విశ్వనాథపల్లి శివకుమార్ ,పి. సాయి కృష్ణ ,సర్పంచ్ లుపాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ,విశ్వనాథపల్లి ఉమాదేవి, దేశం పార్టీ నాయకులు నిజాముద్దీన్ , యే ళ్ళ జయలక్ష్మి, పీ. కరుణాకర్ ,తోటకూర సీతారామయ్య ,ఆలపాటి రామారావు ,కె.సం నేని. వాసు బాబు ,శేషగిరిరావు ,కొండయ్య సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు..



## గుంటూరు శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం బుడంపాడు, నగరాలు, గోరంట్ల తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన పట్ల ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాల మేరకు సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేస్తున్నామ న్నారు. కార్మికులను రేషనలైజేషన్ ద్వారా పారిశుద్య పనుల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో సమస్యలు, అంతరాలు గుర్తించామని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జరీ చేశామన్నారు. అలాగే బుడంపాడులో గత పర్యటనలో ఆదేశించిన పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని, ఆయా పనుల్లో జాప్యంపై ఇంజినిరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సిసి రోడ్లు డ్రైన్ నిర్మాణం అనంతరమే చేపట్టాలన్నారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ సోమశేఖర్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

తెనాలి విజయవాడ ప్రధాన రహదారిలో దుగ్గిరాల మండల పరిధి లోని. రేవేంద్రపాడు తుమ్మపూడి మధ్య గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ కు. విజయవాడ నుంచి కర్బూజా లోడ్ తో తెనాలి వైపు వెళుతున్న ట్రాలీ ఆటోను లారీ ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటంలో తెనాలికి చెందిన ఆటో డ్రైవర్.టి ఉదయ్ కుమార్‌కు గాయాలు కాగా 108 ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.

## ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుంటూరు లాడ్జి సెంటర్ లోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మూడువేల మందికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఇన్ కమ్ టాక్స్ కమిషనర్ మేకతోటి దయాసాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో చెరగని ముద్ర వేసుకొని వారి జీవితాల్లో వెలుగును నింపిన ధ్రువతార డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆ మహనీయుని జయంతి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ యొక్క ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా అంబేద్కర్ చూపించిన విద్య ద్వారానే సమాజంలో విలువ వస్తుందని అంశాన్ని పరిగణలో తీసుకొని ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలకు మంచి ఉన్నతమైన చదువు నందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నల్లపు నీలాంబరం, బత్తుల కోటేశ్వరరావు, చుక్క దేవరాజు, బత్తుల అనిల్ కుమార్, బండ్లమూడి స్టాలిన్ బాబు, కనకవల్లి వినయ్ కుమార్, చిలక డేవిడ్ రాజ్, నామ తోటి ఉదయ శంకర్. కారం శెట్టి. ఆనంద్. కాలే. ఉదయ్ కుమార్, ముంచాల.జోసెఫ్, కారం శెట్టి గోపి. కొరివి రజిని. కొరివి రవికుమార్, బద్రి బద్రీనాథ్. విజయరాజ, చిన్నం. డేవిడ్ విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## జీఎంసీ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే ప్రతి నెల ప్రత్యేక గ్రీవెన్స్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నగర పాలక సంస్థలో పని చేసే కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా తమకు అర్జీలు, ఫిర్యాదులు అందించవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్ ని కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, గ్రీవెన్స్ లో అందే ఆర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాదిపతులకు స్పష్టం చేశారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్ ల సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాషా, కార్మిక సంఘాల నాయకులూ ఈ.మధుబాబు, బి.ముత్యాలరావు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొని అర్జీలు అందించారు.



## శానిటేషన్ డ్రైవ్ లో డాక్టర్.చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఈ కార్యక్రమలలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. మరియు పాస్టర్ క్రిస్టియన్స్ మత పెద్దలు. పార్టీ కార్యకర్తలు. ముఖ్య అధికారులు పాల్గొనడం జరిగినది.టిడిపి జనసేన బిజెపి కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సీఎంఓ లో డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట శాసనసభ్యులు రియల్ టైం గవర్నన్స్ ని పరిశీలించినారు. నరసరావుపేట వెథర్ రిపోర్ట్ మరియు సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఎలా ఉంది ర్ టి జి సీఈఓ ని అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని టెక్నాలజీ పరంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడరు

స్కాలర్స్ విద్యార్థులతో అగ్ని ప్రమాదాలపై ర్యాలీ ప్రారంభించిన

## పట్టణ సిఐ యస్ వెంకట్రావు

### - అగ్నిమాపక అధికారి కె శ్రీనివాసరావు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాలు నాలుగో రోజు సందర్భంగా గురువారం రోజు స్కాలర్స్ విద్యాసంస్థలు నందు ఉపాధ్యాయ, విద్యార్థిని, విద్యార్థులకు అగ్ని ప్రమాదాల మీద అవగాహన కల్పించడం జరిగింది. పట్టణ ప్రజలకు అవగాహన కల్పించుటకై పట్టణంలో ర్యాలీని పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ వెంకట్రావు ప్రారంభించడం అయినది. స్కాలర్స్ విద్యాసంస్థల నుండి విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీగా బస్ స్టాండ్ వైపుగా మెయిన్ రహదారిపై జానపాడు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూవేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు.అనంతరం ఐదు లాంతర్ల సెంటర్ నుండి స్కాలర్స్ విద్యా సంస్థల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ సి ఐ యస్ వెంకట్రావు, అగ్నిమాపక అధికారి కె శ్రీనివాసరావు, స్కాలర్స్ విద్యాసంస్థల యాజమాన్యం జి శ్రీనివాస రెడ్డి, ఎం జగదీశ్వర రెడ్డి, స్కాలర్స్ విద్యార్థిని, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పివి రమణ, ఎస్ శ్రీనివాస రెడ్డి, పివి సుబ్బారావు, ఎస్.కె. టి.ఎ బాద్షా, జె మణికంఠ, సిహెచ్ పిచ్చయ్య, బి వెంకటేశ్వర్ల నాయక్, వి రామాంజనేయులు, ఇ ధర్మానాయక్ పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన మదమంచిపాడు

# శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్లు



**వినుకొండ మేజర్ న్యూస్**

శ్రీ వీరాంజనేయస్వామికి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతుల పూజలువినుకొండ నియోజకవర్గంలోని మదమంచిపాడులో శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామి వారి తిరునాళ్లు ఏటాలానే ఏప్రిల్ 17వ తేదీన వేలాదిమంది భక్తుల సమక్షంలో అత్యంత ఘనంగా, వైభవంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మదమంచిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్లు ఏటా భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిం చారు. ఇలాంటి కార్యక్రమాలు స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందిస్తాయన్నారు. తిరునాళ్లలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక నాయకులు, భక్తులందరికీ అభినందనలు తెలిపారు. మరీ ముఖ్యంగా ఆర్యవైశ్య సత్రంలో ఏటా వేలాదిమంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. అన్నదానం, దేవాలయ నిర్మాణాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండడం వారి సేవాభావానికి నిదర్శనం అన్నారు. వీరాంజనేయ స్వామివారి తిరునాళ్లకు వచ్చ్ భక్తులందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సమృద్ధిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, స్థానిక నాయకులు, అధికారులు, అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## గోశాల పై వైసిపి విమర్శలు విడ్డూరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో గోవులను నిర్లక్ష్యం చేసి అదోగతి పాలు చేసిన వాళ్లు ఇప్పుడు టిటిడి గోశాల గురించి మాట్లాడడం విడ్డూరమని రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ ఎద్దేవా చేశారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ గోశాలను పట్టించుకోకపోగా అప్పటిలో గోవులు చనిపోతే వాటిని దాచేసి ఇప్పుడు సాధారణంగా చనిపోయిన గోవులను భూతద్దంలో చూపించి రాద్ధాంతం చేస్తున్న వైసీపీ వికృత చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. జూటూరి సత్యన్నారాయణ మాట్లాడుతూ నిజమైన హిందువులు ఎవరు గోవుల జోలికి పోరని వాటి విషయంలో రాజకీయం చేయడం వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ట అనంటూ. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరు అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్, అక్కిశెట్టి వేంకటేశ్వర రావు, తవ్వా ప్రసాద్, మునిపల్లి దుర్గ,వెంకట రత్నం, ఆచాయమ్మ, బొల్లిముంత మహేష్, చల్లగాలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి పట్టణ సీఐ గా ఎన్.నాగమల్లేశ్వరరావు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణ సీఐగా ఎన్ నాగమల్లేశ్వరరావు గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ సీఐగా పని చేసిన బ్రహ్మయ్య విఆర్‌కి వెళ్లారు. నాగమల్లేశ్వరరావు గుంటూరు డిస్టిక్ క్రైమ్ రికార్డు బ్యూరో (డీ.సీ ఆర్.బి)లో పని చేసారు. ఆయన గతంలో ప్రకాశం, నెల్లూరు,ప్రకాశం జిల్లాల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేశారు.

## బీసీలకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం

### - హర్ష వ్యక్తం చేసిన కూటమి నాయకులు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :

గురజాల నియోజకవర్గం పిడుగు రాళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డెర సామాజికవర్గనికి చెందిన తురక వీరస్వామి ని పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నిక చేయడంతో కూటమి నాయకులు ఆయన ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్. బాబావలి, పిడుగురాళ్ల మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ , టీడీపీ సీనియర్ నాయకులు కోట హరి,పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధికార ప్రతినిధి మంద డేవిడ్, రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టిన దగ్గర నుంచి బీసీలు వెన్నుముకగా ఆనాడు నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించారని అదే అడుగుజాడల్లో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బీసీలకు పెద్దపీట వేస్తున్నారని. అందుకు నిదర్శనమే ఈరోజు వడ్డెర కులానికి చెందిన తురక వీరస్వామి గత 25 సంవత్సరాలుగా పార్టీకి అంకితభావంతో పనిచేసినందున పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అవకాశము ఇవ్వడం జరిగిందని.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల తరఫున వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు బేడీలు వేయటం సిగ్గుమాలిన చర్య ..

## డా. చింతలపూడి అశోక్ కుమార్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

బుధవారం నాడు అర్ధరాత్రి హైదరాబాదులో పాలేటి కృష్ణకుమారి అనే ఒక సోషల్ యాక్టివిస్ట్ మహిళని వైయస్సార్సీపి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్నటువంటి ఒక మహిళని దాచేపల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తీసుకు వచ్చినప్పుడు అర్ధరాత్రి మహిళలను స్టేషన్ లో ఉంచకూడదని మినిమం సెన్స్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ ఎలా పనిచేస్తుందని, మీరు పెట్టే సెక్షన్లన్నీ స్టేషన్ లో బెయిల్ ఇచ్చేవా.. కాదా.. అనేది లీగల్ టీం వచ్చినప్పుడు,అంతకు ముందే మా లీగల్ టీం, వైయస్సార్సీపీ నాయకులు కనీసం పోలీస్ స్టేషన్ లోకి వెళ్ళటానికి కూడా వీలు లేకుండా పోలీస్ స్టేషన్ కి బేడీలు వేయటం సిగ్గుమాలిన చర్య ఎంత హేయమైన చర్యో మీరు ఒక్కసారి ఆలోచించండని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి గురజాల నియోజకవర్గం,అధ్యక్షుడు డాక్టర్"చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు.అదేవిధంగా అశోక్‌కుమార్ పోలీస్ డిపార్ట్మెంట్ వారిని ప్రశ్నిస్తున్నా.. అరెస్టు చేశారు.

మా లీగల్ టీం నాయకులు వచ్చి ఆమెతో మాట్లాడుకోవటానికి అవకాశం ఇవ్వకుండా, పోలీస్ స్టేషన్ కి బేడీలు వేయటం అంటే ఎంత పనికి మాలిన చర్య మీరు ఒక్కసారి ఆలోచించుకోండి అని దీని మీద పల్నాడు జిల్లా ఎస్పీ , పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులను, ఇమిడియెట్లుగా రెస్పాండ్ అయి వాళ్లను విధుల నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని వైసీపీ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు..


జన్మదిన శుభాకాంక్షలు..
నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ..
మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలూ
పాటుపడుతున్న డైనమిక్ లీడర్
శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
కంభంపాటి అనిల్‌కుమార్
టిడిపి సీనియర్ నాయకులు, మాచర్ల.


జన్మదిన శుభాకాంక్షలు..
నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ..
మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలూ
పాటుపడుతున్న డైనమిక్ లీడర్
శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
వజ్రం నాయక్,
టిడిపి ఎస్టీ సెల్ నాయకులు, మాచర్ల.


జన్మదిన శుభాకాంక్షలు..
పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి, నిత్యం
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న
మాచర్ల శాసనసభ్యులు
శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
మాచర్ల తహశీల్దార్, కార్యాలయ సిబ్బంది


జన్మదిన శుభాకాంక్షలు..
పేద ప్రజల అభ్యున్నతి కోసం, నిరంతరం
శ్రమిస్తూ.. మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుతున్న మాచర్ల శాసనసభ్యులు
శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
పి.ప్రభాకర్
సి.ఐ., మాచర్ల టౌన్
సంధ్యారాణి,
ఎస్.ఐ., మాచర్ల
నరసింహ,
ఎస్.ఐ., మాచర్ల
మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది


జన్మదిన శుభాకాంక్షలు..
నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ..
మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలూ
పాటుపడుతున్న డైనమిక్ లీడర్
శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
వి.శంకర్
టిడిపి సీనియర్ నాయకులు, మాచర్ల.


పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత
ఇస్తూ.. నిత్యం ప్రజల్లో తిరుగుతూ.. అన్ని గ్రామాల్లో
ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ప్రజలకు
అందుబాటులో ఉంటున్న మాచర్ల ఎమ్మెల్యే
శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి
జన్మదినోత్సవ శుభాకాంక్షలు..
బండారు కృష్ణవేణి
మాచర్ల సీనియర్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు